క్లుప్తంగా

దేశీదారు పట్టివేత



పట్టుకున్న దేశీదారుతో ఎక్సైజ్ సిబ్బంది

ఆసిఫాబాద్అర్బన్: పట్టణంలోని ఆదిలాబాద్ ఎక్స్‌రోడ్డు వద్ద గురువారం 226 దేశీదారు మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ రమేశ్‌కుమార్ తెలిపారు. ఆదిలాబాద్ ఎక్స్‌రోడ్డు వద్ద మహారాష్ట్రలోని చంద్రాపూర్ నుంచి సిరోంచకు వెళ్తున్న ఆర్టీసీ బస్సును తనిఖీ చేయగా 226 దేశీదారు బాటిళ్ల స్వాధీనం చేసుకొని ఒకరిని అదుపులోకి తీసుకొన్నట్లు సీఐ పేర్కొన్నారు. వీటి విలువ రూ. 7,910 ఉంటుందన్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణ్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతీ రోజు బడికి రావాలి



మాట్లాడుతున్న ఎంఈవో ఆడే ప్రకాశ్

కెరమెరి: ప్రతీ రోజు బడికి వచ్చి చదువుకోవాలని మండల విద్యాధికారి ఆడే ప్రకాశ్ అన్నారు. మండలంలోని గోయగాం పాఠశాలలో చదువుకుంటున్న సావర్‌ఖెడా గ్రామానికి విద్యార్థులు బడికి రాకపోవడంతో గురువారం వారి ఇళ్లకు వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడారు. పదో తరగతి వార్షిక పరీక్షలు మరో వారం రోజుల్లో ప్రారంభం కానున్నాయని పరీక్ష రాసే విధానంతో పాటు తీరుతెన్నులను ఉపాధ్యాయులు తెలియజేస్తారని ప్రతీ రోజు బడికి వచ్చేలా చూడాలన్నారు. హెచ్‌ఎం అజయ్‌కుమార్, ఉపాధ్యాయులు ప్రవీణ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

వాంకిడి: మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆవరణలో ఏర్పాటు చేసిన చలివేంద్రం కేంద్రాన్ని బ్యాంకు మేనేజర్ జాడి కృష్ణ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో పెట్టుకొని తాగునీటి సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. బ్యాంకుకు వచ్చే ఖాతాదారులు, ప్రజలు ఎండల నుంచి రక్షణ పొందేందుకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ శ్రీముఖ్, కస్టమర్ సర్వీస్ పాయింట్ ప్రతినిధులు దుర్గం రాకేశ్, రామగిరి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పంపిణీ

పెంచికల్‌పేట్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పాఠశాల పూర్వ విద్యార్థి సుప్రియ పరీక్ష ప్యాడ్స్, పెన్నులు పంపిణీ చేశారు. విద్యార్థులు మంచి మార్కులు సాధించాలన్నారు. అంతకు ముందు చిలువేరు సుకన్య జ్ఞాపకార్థం పాఠశాలలో సరస్వతి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం విజయ నిర్మల, చిలువేరు భాస్కర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హోలీ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

పెంచికల్‌పేట్: హోలీ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పెంచికల్‌పేట్ ఎస్సై కొమురయ్య అన్నారు. ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సంబురాలు పూర్తి చేసుకోవాలననారు. హోలీ అనంతరం పెద్దవాగు పరిసర ప్రాంతం, లోతట్టు ప్రాంతాల్లో స్నానాలు వెళ్లవద్దని సూచించారు.

'నదుల్లోకి స్నానాలకు వెళ్లవద్దు'

బెజ్జూర్: హోలీ పండుగ జరుపుకున్న అనంతరం ప్రాణహిత నదిలోకి లోతట్టు ప్రాంతాలకు, బావుల వద్ద స్నానాల కోసం వెళ్లవద్దని బెజ్జూర్ ఎస్సై ప్రవీణ్ కుమార్ అన్నారు. ఈత రాకపోవడంతో గతంలో కొంత మంది ప్రమాదాలకు గురైనట్లు పేర్కొన్నారు. హోలీ పండుగను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు.

సన్మానం

తిర్యాణి: మండలంలోని నాయకపుగూడ గ్రామానికి చెందిన బాడీ బిల్డర్ గుండం లక్ష్మణ్‌ను గురువారం గ్రామస్తులు సన్మానించారు. కాగా.. ఇటీవల మంచిర్యాల జిల్లాలో నిర్వహించిన బాడీ బిల్డింగ్ పోటీల్లో లక్ష్మణ్ ప్రథమ స్థానం సాధించడంతో హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు దుర్శెట్టి సతీశ్, జైనేని చిట్టి, చండి శేఖర్, పంది శ్రీనివాస్, గుండం శశి పాల్గొన్నారు.

హోలీ సంబురాలు



పెంచికల్‌పేట్: పాఠశాలలో విద్యార్థుల వేడుక

పెంచికల్‌పేట్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం హోలీ సంబురాలను ఘనంగా జరుపుకున్నారు. సహజంగా తయారు చేసిన రంగులను ఒకరిపైన ఒకరూ చల్లుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం విజయ నిర్మల, ఉపాధ్యాయులు యాదగిరి, భారతి, భాషా, భాగ్యశ్రీ, అఫ్తాబ్, ధన్‌రాజ్, సంతోష్ పాల్గొన్నారు.

ఆసిఫాబాద్అర్బన్: జిల్లా కేంద్రంలోని పలు ఆలయాల కూడళ్ల వద్ద ప్రజలు భక్తిశ్రద్ధలతో కామ దహనం నిర్వహించారు. పట్టణంలోని కేశవనాథ స్వామి ఆలయంలో స్వామి వారికి అర్చకులు ఒజ్జల నరేశ్‌శర్మ ఆధ్వర్యంలో డోలోత్సవం నిర్వహించారు. బ్రాహ్మణవాడ గణపతి దేవాలయం వద్ద కామ దహనం చేపట్టారు.

కెరమెరి: మండలంలోని లేండిగూడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం హోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల సమయం ముగిశాక విద్యార్థులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని హోలీ జరుపుకున్నారు. హెచ్‌ఎం క్రాంతికుమార్, తదితరులు పాల్గొన్నారు.

- కెరమెరి మండల కేంద్రంలోని శివాలయం ఆవరణలో కాముని దహనం చేశారు. ప్రతీ ఇంటి నుంచి నైవేద్యం, కుడకలను తీసుకువచ్చి కామ దహనం చేసి, నైవేద్యం సమర్పించారు. రెండు వైపులా రెండు కర్రలను అలంకరించారు. అనంతరం మంటల పెట్టి వాటిని కాల్చారు.

చక్కర బిల్లలకు గిరాకీ..!

కెరమెరి: నేడు రంగోలిని పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం కెరమెరి మండల కేంద్రంలో రంగురంగుల చక్కెల బిల్లలకు డిమాండ్ పెరిగింది. చిన్నా, పెద్ద, తేడా లేకుండా గ్రామాల్లో నిర్వహించే రంగోళి రంగులు చల్లేందుకు ప్రాధాన్యత ఇస్తారు. ఇందుకోసం మారుమూల గ్రామాలకు చెందిన ప్రజలు విరివిగా వీటిని కొనుగోలు చేశారు. చక్కర బిల్లలు చిన్నపిల్లలు మెడలో వేయడం కనిపించింది.



ఆసిఫాబాద్అర్బన్: కామ దహనం చేస్తున్న యువత



కెరమెరి: రంగులు చల్లుకుంటున్న విద్యార్థులు



కెరమెరి: కామదహనం చేస్తున్న పెద్దలు

ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్



మ్యాచ్ అనంతరం పోలీసులతో విలేకరులు

కౌటాల: కౌటాల మినీ స్టేడియంలో గురువారం పోలీస్ టీం, ప్రెస్ టీంల మధ్య ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ ముత్యం రమేశ్ క్రికెట్ మ్యాచ్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ.. క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందన్నారు. నిత్యం బీజీగా ఉండే పోలీసులు, జర్నలిస్టులు ఆటలకు సమయం కేటాయించాలన్నారు. కార్యక్రమంలో మధుకర్, విలేకరులు ఎంఎల్ మారయ్య, అమూల్‌గౌడ్, మహేశ్, రాజేశ్, నాగర్జున్, అశోక్, రవి, తదితరులు పాల్గొన్నారు.

డయాలసిస్ కేంద్రంలో వరల్డ్ కిడ్నీ డే

ఆసిఫాబాద్అర్బన్: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో నిర్వహిస్తున్న డయాలసిస్ కేంద్రంలో డీసీహెచ్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో గురువారం వరల్డ్ కిడ్నీ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆర్‌ఎంవో ప్రసాద్ కేక్ కట్ చేశారు. అనంతరం డయాలసిస్ కేంద్రం ఇన్‌చార్జి తిరుపతి కోటను శాలువాతో సన్మానించారు. రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యులు సుభాష్, స్రవంతి, మహేశ్, సిబ్బంది తిరుపతి, అంబాదాస్, విశ్వనాథ్, మంగూలాల్, హేమలత, సుచరిత, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న వైద్యులు, సిబ్బంది

విద్యార్థుల క్షేత్ర పర్యటన



నవోదయ విద్యాలయం వద్ద విద్యార్థులు

పెంచికల్‌పేట్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ట్విన్నింగ్ స్కూల్ కార్యక్రమంలో భాగంగా గురువారం కాగజ్‌నగర్ పట్టణంలోని నవోదయ విద్యాలయాన్ని సందర్శించారు. ఈసందర్భంగా పాఠశాలలోని సైన్స్‌ల్యాబ్, గణిత ప్రయోగశాలను పరిశీలించి వివరాలను నమోదు చేసుకున్నారు. హెచ్‌ఎం విజయ నిర్మల మాట్లాడుతూ ట్విన్నింగ్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు పట్టణ ప్రాంతాల్లోని విద్యార్థులతో అనుసంధానించటానికి ఉపయోగపడుతుందని అన్నారు. క్షేత్ర పర్యటనలో పాల్గొన్న విద్యార్థులు పాఠశాలలోని బోధన విధానంతో పాటు ఇతర అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించారని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్‌రూరల్: నైపుణ్యాల మార్పిడికి పాఠశాలల క్షేత్రస్థాయి సందర్శన ఎంతగానో ఉపయోగపడుతుందని ప్రిన్సిపాల్ శగుస్త ఫిర్ దోస్ అన్నారు. పీఎం శ్రీ పథకంలోని ట్విన్నింగ్ ఆఫ్ స్కూల్ కార్యక్రమంలో భాగంగా గురువారం కాగజ్‌నగర్ మైనార్టీ గురుకుల విద్యార్థులు ఆసిఫాబాద్ జ్యోతిబా పూలే బాలుర గురుకుల, మోడల్ స్కూల్ పాఠశాలకు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు పాఠశాలలోని లైబ్రరీ, కంప్యూటర్ గది, సైన్స్ ల్యాబ్, డ్రైనింగ్ హాల్ పరిశీలించి కొత్త విషయాలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మహేశ్వర్, జ్యోతి, ఉపాధ్యాయులు నాగమణి, రాజరెడ్డి, రామ్‌బు పాల్గొన్నారు.



ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులు

ఆదా చేస్తేనే.. గృహానికి జ్యోతి

- విద్యుత్ అధిక వాడకం ఆర్థిక నష్టం
- పెరుగుతున్న ఎండలు
- గత నెలలో 3100 మందికి గృహజ్యోతి
- 200 యూనిట్లు దాటకుండా జాగ్రత్తలు



విద్యుత్ మీటర్ బిల్లు తీస్తున్న సిబ్బంది



కెరమెరి విద్యుత్ సబ్‌స్టేషన్

కెరమెరి: ఎండలు దంచికొడుతున్నాయి. పగటి పూట ఉష్ణోగ్రత 36 డిగ్రీలుగా నమోదవుతున్నాయి. ప్రజలు ఉక్కపోతతో ఇబ్బంది పడుతున్నారు. ఫ్యాన్లు, కూలర్లు, ఏసీల వాడకం పెరుగుతుంది. మార్చి నెల నుంచి ఎండలు ముదిరి పోతాయి. ఉక్కపోతను తట్టుకోలేక విద్యుత్ వినియోగం మరింత పెరిగే అవకాశం ఉంది. ఈ తరుణంలో నెలవారి యూనిట్లు 200 దాటితే గృహజ్యోతి పథకం వర్తించదు. జీరో బిల్లు రాదు. ఈ నేపథ్యంలో సున్నా బిల్లు రావాలంటే విద్యుత్‌ను పొదుపుగా వాడడం అనివార్యం. గృహ వినియోగదారులు కొన్ని పొదుపు చర్యలు పాటిస్తే ఆర్థిక ప్రయోజనం చేకూరుతుంది. మండలంలో 31 గ్రామ పంచాయతీలు ఉండగా 4967 గృహ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. అందులో గత నెలలో 3100 మంది 200 యూనిట్ల లోపు విద్యుత్‌ను వినియోగిస్తూ జీరో బిల్లుతో లబ్ధిపొందారు. వీరికి గృహజ్యోతి పథకం వర్తించింది.

ఎలా వాడాలి..

- మార్కెట్‌లో 5 స్టార్ రేటింగ్ ఉన్న ఉపకరణాలు మాత్రమే కొనుగోలు చేసి వాడితే విద్యుత్ ఆదా అవుతుంది.
- ఇంట్లో టీవీ అవసరం లేకపోతే రిమోట్‌తో కాకుండా పూర్తిగా నిలిపివేయాలి. – ఫోన్ చార్జింగ్ పూర్తయ్యాక ప్లగ్ నుంచి తొలగించాలి.
- ఫ్యాన్లు అవసరమైతేనే వేయాలి. రిఫ్రిజ్ రేటర్‌లో ఫ్రీజర్ దశలను కాలానుగుణంగా మార్చుకోవాలి.
- ఏసీల పిల్లర్లను శుభ్రం చేస్తూ ఏసీకి మూడు నుంచి ఐదు గంటల వరకు టైమర్‌ను సెట్ చేసుకుంటే విద్యుత్ ఆదా అవుతుంది.

విద్యుత్ వృథా చేయొద్దు



ఎండలు పెరుగుతున్న దృష్ట్యా అధిక వాడకంతో ఈనెల నుంచి అధిక బిల్లులు వచ్చే అవకాశం ఉంది. 200 యూనిట్లు దాటితే జీరో బిల్లు రాదు. తక్కువగా విద్యుత్ వాడితేనే జీరో బిల్లు వచ్చే అవకాశం ఉంది. అనవసరంగా విద్యుత్ బల్బులు, ఫ్యాన్లు, కూలర్లు, ఏసీలు వాడొద్దు.
– రమేశ్, విద్యుత్ ఏఈ, కెరమెరి

భూసార పరీక్షలపై అవగాహన

వాంకిడి: మండల కేంద్రంలోని జెడ్పీఎస్ఎస్ పాఠశాల విద్యార్థులకు వ్యవసాయాధికారులు గురువారం భూసార పరీక్షలు, మట్టి నమూనాల సేకరణపై అవగాహన కల్పించారు. మండల వ్యవసాయాధికారి గోపికాంత్ మాట్లాడుతూ ఆధునిక పద్ధతులతో వ్యవసాయం చేస్తే ఖర్చు తగ్గడంతో పాటు దిగుబడి ఎక్కువగా వస్తుందన్నారు. పంటలు వేసే ముందు భూసార పరీక్షలు చేయడం వల్ల రైతులు లాభాలు పొందగలుగుతారని, మట్టి స్వభావం తెలుసుకోవడం ముఖ్యమన్నారు. సుస్థిర వ్యవసాయ పద్ధతులను అవలంభించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఏఈవో తాండవ కృష్ణ, ఉపాధ్యాయుడు నాగరాజ్, తదితరులు పాల్గొన్నారు.



మట్టి సేకరిస్తున్న విద్యార్థులు

జంపన్న గద్దెకు నిప్పు పెట్టిన వ్యక్తి అరెస్ట్

చింతలమానెపల్లి: మండలంలోని డబ్బా గ్రామంలోని సమ్మక్క సారక్క గద్దెల వద్ద దుశ్చర్యకు పాల్పడిన చింతల మల్లేష్ అలియాస్ హరీష్‌ను గురువారం అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై ఇస్లావత్ నరేశ్ తెలిపారు. ఈ నెల 7న గ్రామంలోని జంపన్న గద్దెకు నిప్పు పెట్టగా కాలిపోయిందని తెలిపారు. సమీపంలోని సీసీ కెమెరాలను పరిశీలించగా డబ్బా గ్రామానికే చెందిన చింతల మల్లేష్ ఈ ఘటనకు పాల్పడినట్లు తేలిందని అన్నారు. మతిస్థిమితం లేకుండా తిరుగుతూ నిప్పంటించాడని తెలిపారు. సిర్పూర్ కోర్టులో ప్రవేశపెట్టగా మతిస్థిమితం లేని కారణంగా వైద్య చికిత్స నిమిత్తం ఎర్రగడ్డ మానసిక చికిత్సాలయానికి తరలించినట్లు వివరించారు.

విద్యార్థులు ఇష్టపడి చదవాలి

ఉట్నూర్‌రూరల్: విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి భవిష్యత్‌లో ఉన్నతంగా రాణించాలని గురువులు, తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని ఉట్నూర్ సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్ అన్నారు. గురువారం స్థానిక సరస్వతి జ్ఞాన విద్యాలయం పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే (స్నాతకోత్సవ వేడుకలు) ఘనంగా నిర్వహించారు. సైన్స్, టెక్నాలజీ మీద విద్యార్థులు నైపుణ్యం సాధించాలన్నారు. ప్రిన్సిపాల్ ప్రవీణ్, అజ్మత్ పాషా, మహేశ్, నజీముద్దిన్, కపిల్‌రెడ్డి, అనిల్, పాఠశాల కరస్పాండెంట్ నాగన్న పాల్గొన్నారు.

'ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డి అసెంబ్లీ సభ్యత్వాన్ని రద్దు చేయాలి'



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

ఇంద్రవెల్లి: అసెంబ్లీ సమావేశంలో అభివృద్ధిపై జరుగుతున్న చర్చలో ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డి దళిత సభపతిపై దురుసుగా ప్రవర్తించడం సరికాదని, వెంటనే ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డి అసెంబ్లీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని ఏఎంసీ చైర్మన్ ముఖడే ఉత్తం డిమాండ్ చేశారు. గురువారం సాయంత్రం మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌక్ వద్ద ప్రధాన రహదారిపై కాంగ్రెస్ నాయకులతో కలిసి జగదీశ్వర్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై, అసెంబ్లీ సభపతిపై అనుచిత వాఖ్యలు చేసిన ఎమ్మెల్యేను అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎండీ మసుద్, జహీర్, బాబారావ్, మానిక్‌రావ్ పాల్గొన్నారు.

ఉట్నూర్‌రూరల్: అసెంబ్లీ సమావేశాల్లో అభివృద్ధిపై చర్చిస్తున్న సమయంలో దళిత స్పీకర్ మీద బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి దురుసు వ్యాఖ్యలు చేయడం సరికాదని కాంగ్రెస్ మండల నాయకులు అన్నారు. గురువారం ఉట్నూర్ ఐబీ చౌరస్తాలో జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. నాయకులు ఖయ్యుం, ఎక్బాల్, ప్యాక్స్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, దూట రాజేశ్వర్, జైంత్‌రావు, భూమన్న, అర్షద్, నిసార్, మహేందర్, సలావొద్దిన్ పాల్గొన్నారు.

ప్రతీ కుటుంబానికి పని కల్పించాలి

బోథ్: జాబ్‌కార్డు కలిగిన ప్రతీ కుటుంబానికి వంద రోజుల పని కల్పించాలని ఎంపీడీవో రమేశ్ అన్నారు. గురువారం మండలంలోని ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్‌లతో కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో చేపడుతున్న పనులను వేగవంతం చేయాలన్నారు. తప్పులు లేకుండా హాజరు నమోదు చేయాలని సూచించారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఎక్కువగా ఉన్నందున కూలీలు ఉదయాన్నే పనులకు వెళ్లేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

సమాజ రక్షణలో భాగస్వాములు కావాలి



ఫ్లాగ్ మార్చ్ చేస్తున్న ఎస్ఎస్‌డీ కార్యకర్తలు

వాంకిడి: సమాజ రక్షణలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని సమతా సైనిక్ దళ్ సైనికుడిగా పనిచేయాలని సంఘం ఆసిఫాబాద్ ఇన్‌చార్జి దుర్గం సందీప్, బీఎస్ఐ జిల్లా అధ్యక్షుడు అశోక్ మహోల్కర్ అన్నారు. గురువారం ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ సంఘం 98వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అణగారిన వర్గాలకు హక్కుల సాధన, నిర్మూలన కోసం, అంబేడ్కర్ పోరాటాలు సాగిస్తున్న సమయంలో ఆయనకు రక్షణ కల్పించేందుకు 1927 మార్చ్13న ఎస్ఎస్‌డీ సంఘాన్ని స్థాపించడం జరిగిందన్నారు. అనంతరం మండల కేంద్రంలో ఫాగ్‌మార్చ్ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు జైరాం, దుర్గం సునీల్, ఖోబ్రగడె విలాస్, పాండు, హిరిషన్, శంకర్, విజయ్ ఉప్రె, రోషన్, ప్రతాప్, మనోజ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

ఘనంగా శిశుమందిర్ వార్షికోత్సవం

ఆసిఫాబాద్: జిల్లా కేంద్రంలోని సరస్వతీ శిశుమందిర్ 46వ వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులను మాతృభారతి కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా చిన్నారుల నృత్యం ఆకట్టుకుంది. కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి కొడిప్యాక వేణుగోపాల్, బోగ మధూకర్, పోలంపెల్లి రాజశేఖర్, కల్లూరి సంతోశ్, జంజిరాల శ్రీనివాస్, రమాదేవి, స్వాతి, దుర్గ, అఖిల, సరిత, శారద, అమరావతి, గుండేటి సరిత, శ్రీకాంత్, సానియా పాల్గొన్నారు.



నృత్యం చేస్తున్న విద్యార్థులు